క్లుప్తంగా

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి మే 10న జరగనున్న ఏపీ పాలిసెట్-2023కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో ఈనెల 19 నుంచి మే ఆరో తేదీ వరకు ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఉచిత శిక్షణ తరగతుల్లో పాల్గొనే ఆసక్తి గల విద్యార్థులు అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కళాశాల కార్యాలయంలో నేరుగా సంప్రదించాలని ఆయన సూచించారు. వివరాలకు 83329 11155, 93907 87574 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



నగరంపాలెం: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జాహిద్ అలీ ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో రూ.1,500 విలువ చేసే రంజాన్ తోఫా కిట్లను శుక్రవారం పొన్నూరు రోడ్డులో 500 మంది పేద ముస్లింలకు పంపిణీ చేశారు. జాహిద్ అలీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ మాట్లాడుతూ తోటి మనుషులకు సహాయపడటంలో ఎంతో సంతృప్తి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, వార్డుల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళాకారులకు ఆత్మీయ పురస్కారాలు



పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం బాలాజీ కల్యాణ మండపం వేదికగా శుక్రవారం వైష్ణవి ఫిల్మ్స్ సౌజన్యంతో కళావిపంచి కె.ఆర్.కె. ఈవెంట్స్, వై.కె. నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో కళాకారులకు ఆత్మీయ పురస్కార సభ నిర్వహించారు. గజల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడారు. కళాకారులకు ఇంకా చేయాలనే మంచి మనసు కలిగిన వ్యక్తి వై.కె. నాగేశ్వరరావు అని కొనియాడారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. సంగీత విద్వాంసురాలు రామరాజు లక్ష్మీ శ్రీనివాస్, సి.ఎస్. మూర్తి, అడవి శంకరరావుకు వై.కె.నాగేశ్వరరావు ఆత్మీయ పురస్కారాల్ని అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం రామరాజు లక్ష్మీ శ్రీనివాస్ పలు అన్నమయ్య కీర్తనలు, భక్తి గీతాల్ని వీణపై శ్రావ్యంగా పలికించారు. కార్యక్రమంలో ప్రముఖ నటుడు కావూరి సత్యనారాయణ, ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, కళావిపంచి గౌరవాధ్యక్షుడు రామరాజు శ్రీనివాస్, అధ్యక్షుడు బొప్పన నరసింహారావు, కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్, జి. మల్లికార్జునరావు, డి.తిరుమలేశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి



కొరిటెపాడు(గుంటూరు): అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత పాటుపడాలని గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ మాద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి సూచించారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని యార్డు ఆవరణలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి, యార్డు ఇన్‌చార్జి కె.శివారెడ్డి, అధికారులు శ్రీకాంత్, సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

■ జీటీ రోడ్డులోని పొగాకు బోర్డు కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్ని శుక్రవారం నిర్వహించారు. బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు



గుంటూరు ఈస్ట్: హత్య కేసులో నిందితుడ్ని అరండల్‌పేట పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. పోలీసుల స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్‌హెచ్‌ఓ రామానాయక్ వివరాలు వెల్లడించారు. ఈనెల 11వ తేదీ అమరావతి రోడ్డులోని ఓ టీస్టాల్ వద్ద జి.రవి కూర్చుని ఉన్నాడు. ఈ సమయంలో కుంచాల బాజీ అక్కడకు వచ్చి కూలి పనులకు సంబంధించి డబ్బుల పంపిణీ విషయంలో అతడితో గొడవ పడ్డాడు. బాజీ రాయితో రవి తలపై మోదడంతో స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు శుక్రవారం నిందితుడు బాజీని అరెస్టు చేశారు.

ప్రపంచ మేధావి, మార్గదర్శకుడు అంబేడ్కర్

- ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్
- వాడవాడలా అంబేడ్కర్ జయంతి
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలతో నివాళి

గుంటూరు ఎడ్యుకేషన్/గుంటూరు మెడికల్/ గుంటూరు వెస్ట్/నెహ్రూనగర్ /పాత గుంటూరు/గుంటూరు ఈస్ట్ / పట్నంబజారు : బీదరికంలో పుట్టి కృషి, పట్టుదలతో ఉన్నత విద్యావంతునిగా ఎదిగి, ప్రపంచ మేధావిగా కీర్తి పొందిన అంబేడ్కర్ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకుడని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. రైలుపేటలోని కన్న ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శుక్రవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత గాథపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్రీడా, క్విజ్ పోటీల విజేతలకు ఎమ్మెల్సీ మాణిక్య వరప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారతీయ సమాజంలో కుల, ఆర్థిక, సామాజిక అసమానతల్ని పారద్రోలే క్రమంలో విద్యార్థులు, యువత రాజ్యాంగ స్ఫూర్తితో ఎదగాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కన్న మాస్టారు, ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ **గుంటూరు వైద్య కళాశాలలో..**

ప్రిన్సిపాల్ డాక్టర్ నీలి ఉమాజ్యోతి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ పోరాటాన్ని, ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత శిఖరాలు అధిరోహించిన విధానాన్ని విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ రమణ యశస్వీ, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

■ **జాయ్ అండ్ షైన్ వెల్‌నెస్ సెంటర్‌లో ఘన నివాళి**

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బ్రాడీపేటలోని జాయ్ అండ్ షైన్ వెల్‌నెస్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి చీఫ్ కోచ్ జ్యోతి శ్యామ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో కులాలు, మతాలు, ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, అభిప్రాయాలు కలిగి ఉన్న ఈ దేశాన్ని అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ఒక్కటిగా ఉంచిందని తెలిపారు. అందుకే మన దేశాన్ని ప్రపంచంలోనే విభిన్నమైన శైలి ఉన్న ప్రజాస్వామ్య దేశంగా పరిగణిస్తారని చెప్పారు. యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ యానీ అమల మాట్లాడుతూ దేశ భవిష్యత్తును సైతం ముందుగానే ఊహించిన ప్రపంచ మేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కోచ్‌లు సతీష్, అనూష, మాధవీలత, హర్ష పాల్గొన్నారు.

■ **జీజీహెచ్‌లో...**

ఏపీహెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎంప్లాయీస్ యూనియన్ (వైఎస్సార్ టీయూసీ) జిల్లా అధ్యక్షుడు మద్దు ప్రేమ జ్యోతిబాబు ఆధ్వర్యంలో గుంటూరు జీజీహెచ్‌లో శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఆసుపత్రిలోని శుశ్రుత హాలులో ఆయన చిత్రపటానికి పలువురు వైద్యులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ చల్లగాలి కిశోర్ మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా బతికే హక్కుల కోసం అంబేడ్కర్ పోరాటం చేశారని తెలిపారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ ఎనలేని కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.గాబ్రియేల్, జ్యోతి, డొక్కా జార్జి, పి.రాజ్‌కుమార్, కందుల దానమణిరాజు, బంగారు అరుణ్, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

■ **వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో**

వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జీజీహెచ్ శాఖ అధ్యక్షుడు వి.యోహాన్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణంలోని యూనియన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పలువురు నేతలు పలువురు నేతలు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ బి.శ్రీనివాసరెడ్డి, గాబ్రియేల్, రాధారాణి, తిరుమలాదేవి, సాంబశివరావు, మనోజ్‌కుమార్, ఝాన్సీరాణి, రాజారావు, సుబ్బారావు, సుశీల్‌కుమార్, సునీల్‌కుమార్, నందకుమార్ పాల్గొన్నారు.

■ **బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో...**

దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు అంబేడ్కర్ అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొంత నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు నేతలు ర్యాలీగా తరలి వచ్చారు. అంబేడ్కర్ ఆలోచన విధానాలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుబ్బారావు, ప్రసాద్, జాకబ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

■ **ఇద్వా ఆధ్వర్యంలో...**

ఐడియల్ దళిత్ ఉమెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోళ్లమూడి రాజసుందరబాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ గొప్ప నాయకుడు అంబేడ్కర్ అని కొనియాడారు.

■ **భీమ్ భారత్ ఆధ్వర్యంలో...**

భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ల ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలనలో అంబేడ్కర్ కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జెల్లి మోహన్, దొడ్డా రాజేంద్రప్రసాద్, రమేష్‌కుమార్, కమల, విల్సన్ రాజ్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్, జేసీ, కమిషనర్ కీర్తి



ఎస్టీయూ భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు



మెడికల్ కాలేజీలో నివాళులు అర్పిస్తున్న డాక్టర్ ఉమాజ్యోతి, డాక్టర్ రమణ యశస్వీ



జీజీహెచ్‌లో నివాళులు అర్పిస్తున్న డాక్టర్ ప్రభావతి, డాక్టర్ కిశోర్, జ్యోతిబాబు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రిటైర్డ్ జడ్జ్ జేసురత్నం



అంబేడ్కర్ భవన నిర్మాణ సాధన సమితి ఆధ్వర్యంలో అన్నదానం



మాల మహానాడు ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ

■ **మాలమహానాడు ఆధ్వర్యంలో...**

దళిత, బహుజనుల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బండ్లమూడి స్టాలిన్ పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి లాడ్జి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం లాడ్జిసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కోనస్వర్ణ, కొండ్రు స్వప్న, గుడిపూడి బాబు పాల్గొన్నారు.

జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరుదల సాంబశివరావు, సర్పంచులు తోకల సరోజిని, మబ్బు శిరీష, డబ్బూరు సూర్య ప్రకాశరావు, ఎస్. లలిత కుమారి, పూల నాగమణి, వై. జగన్‌మోహన్‌రెడ్డి, బుజ్జిబాబు, చంద్రబోస్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాల మార్గంలో సీఎం జగన్

మంత్రి మేరుగు నాగార్జున

పట్నంబజారు: భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశం, అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా ప్రపంచంలోనే అదిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున వెల్లడించారు.అంబేడ్కర్ జయంతి వేడుకల్ని శుక్రవారం నల్లచెరువు కమ్యూనిస్టు బొమ్మల సెంటర్‌లో పార్టీ నేత యాదాల చిన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడుతో కలసి మంత్రి మేరుగు నాగార్జున అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అంబేడ్కర్ చూపించిన బాట అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. వర్ణవివక్ష, కులవివక్షలను రూపుమాపేందుకు ఆయన రాజ్యాంగం రూపంలో మన దేశానికి ఒక తారక మంత్రం ఇచ్చారని పేర్కొన్నారు.గత పాలకులు అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పూర్తిగా అపహాస్యం చేసే రీతిలో పరిపాలన కొనసాగించారని మంత్రి ఆరోపించారు. దానికి పూర్తి భిన్నంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, అంబేడ్కర్ ఆశయాలనే తన ఆశయాలుగా మలచుకుని, ఆయన కలలుగన్న సమానత్వ సమాజ స్థాపన దిశగా పాలిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మిర్చి యార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డెప్యూటీ మేయర్ షేక్ సజీల, నూరి ఫాతిమా, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, కార్పొరేటర్లు చిష్టి, ఫర్జానా, వేముల జ్యోతి, ఖాజా, టెంట్ హౌస్ బాబు, సోమి కమల్, స్థానిక నాయకులు యాదాల చెన్నకృష్ణ, యాదాల రాము, అనూప్, కూరపాటి రామరాజు, బండ్లమూడి శ్రీను, లింగాబత్తిన కొండలరావు, దాసరి వెంకట్రావు, హన్ను, సలీం, సాగర్ పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న మంత్రి నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మేయర్ కావటి తదితరులు

■ **దళిత క్రిస్టియన్ మిషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం**

దళిత క్రిస్టియన్ మిషన్ చైర్మన్ డాక్టర్ కర్రా హనోక్ బెంజిమెన్ ఆధ్వర్యంలో లాడ్జిసెంటర్‌లో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో విద్యార్థులు, అంబేడ్కర్ అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచన విధానాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలని సూచించారు.

■ **స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...**

స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు ఆధ్వర్యంలో నగరంలోని సంఘ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా దేశానికి ఎంతో గొప్ప సేవ చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో రాజేష్, అబ్రహాం, సురేష్, సుబ్బయ్య, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

■ **బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...**

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చుట్టుగుంటలోని సంఘ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు, క్రాంతికుమార్, కోలా మణికంఠ పాల్గొన్నారు.

■ **అంబేడ్కర్ భవన నిర్మాణ సాధన సమితి ఆధ్వర్యంలో అన్నదానం**

అంబేడ్కర్ భవన నిర్మాణ సాధన సమితి ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లో భారీ అన్నదానం నిర్వహించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, రిటైర్డ్ ఐఆర్‌ఎస్ ఆఫీసర్ దయాసాగర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నల్లపు నీలాంబరం, జొన్నలగడ్డ శ్రీకాంత్, కనకవల్లి వినయ్ పాల్గొన్నారు.

■ **సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లాడ్జి సెంటర్‌లోని విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరుదల సాంబశివరావు, సర్పంచులు తోకల సరోజిని, మబ్బు శిరీష, డబ్బూరు సూర్య ప్రకాశరావు, ఎస్. లలిత కుమారి, పూల నాగమణి, వై. జగన్‌మోహన్‌రెడ్డి, బుజ్జిబాబు, చంద్రబోస్ పాల్గొన్నారు.

■ **బీజేపీ ఆధ్వర్యంలో...**

బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేడ్కర్ ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌వద్ద ఉన్న విగ్రహానికి పలువురు బీజేపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

■ **విద్యుత్ కార్యాలయంలో...**

పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో అంబేడ్కర్ జయంతి సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సూపరింటెండెంట్ ఇంజినీర్ మురళీకృష్ణ యాదవ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏపీఎస్‌ఈబీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు చంద్రశేఖర్, దాసుబాబు, సారథి, దేవదాస్, రామకోటేశ్వరరావు, సీతారామ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సింగయ్య, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు అశోక్‌కుమార్, రాజమోహన్, సుందరం బాబు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థలో...

అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్మన్ బత్తుల దేవానంద్, గ్రంథాలయాధికారులు పాల్గొన్నారు.

■ లాడ్జి సెంటల్లోని అంబేడ్కర్ విగ్రహానికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర సహాయ కార్యనిర్వహణ కమిషన్ పి. శ్రీనివాసరావు, స్కౌట్ ఉపాధ్యాయులు అంకమ్మరావు, ఘంటా కిరణ్, సుకుమార్ ఆర్‌డీజే ఆనంద్ నివాళులర్పించారు.

■ ఆర్‌యూపీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ నాయకులు పి. సాంబయ్య, తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

■ కంకరగుంటలోని ఎస్టీయూ భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేరా మోహనరావు, చందా నరసింహారావు పూలమాల వేసి నివాళులర్పించారు.

■ పట్టాభిపురంలోని టీజేపీఎస్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఏబీపీ మనోహర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి జేవీ సుధీర్‌కుమార్, అధ్యాపకులు పి. కుమార్ రాజా, జి. సురేష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

■ ఏటుకూరురోడ్డులోని వీఎస్సార్ హైస్కూల్లో అంబేడ్కర్ చిత్రపటానికి డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు విద్యార్థులతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీసీ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

భారతరత్న, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ మహిళా నేత షేక్ నూరిఫాతిమా పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఏటుకూరు రోడ్డులోని మూడుబొమ్మల సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 55వ డివిజన్ బొంగరాలబీడు, 53వ డివిజన్ సంజీవయ్యనగర్, బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ ఫర్జానా, వేముల జ్యోతి పద్మజ, పాపతోటి అంబేడ్కర్, దూపాటి వంశీ, యర్రి ధనలక్ష్మి, పోలవరపు జ్యోతి, అంజుమన్ సంస్థల కమిటీ చైర్మన్ అబ్దుల్‌కర్నుమా, మార్కెట్ యార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

■ అంబేడ్కర్ జయంతిని కన్నుల పండుగగా నిర్వహించుకోవడం సంతోషదాయకమని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడు, టీడీపీ ప్రత్యేక ఆహ్వానితుడు తాడిశెట్టి మురళీ మోహన్ తెలిపారు. ఆయన కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాడిశెట్టి యూత్ సభ్యులు, పార్టీ పలు అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

■ స్వర్ణభారతీనగర్‌లోని డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. డీటీసీ షేక్ కరీం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

■ తూర్పు నియోజకవర్గంలోని మాయాబజార్‌లో నగర డెప్యూటీ మేయర్ షేక్ సజీల బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సమాన విద్యావకాశాల కల్పన అంబేడ్కర్ చలువే

సమాజంలోని ప్రజలందరికీ సమాన విద్యావకాశాలను కల్పించి, జీవితంలో ఎదిగేందుకు రాజ్యాంగంలో సమానత్వాన్ని ప్రతిపాదించిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కే దక్కుతుందని గుంటూరు ఎంఈవో అబ్దుల్ ఖుద్దూస్ పేర్కొన్నారు. కలెక్టర్‌బంగ్లారోడ్డులోని ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రిటైర్డ్ సివిల్ జడ్జ్ జేసురత్నం తెలియజేశారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ సెక్రటరీ జనరల్ మేడిద బాబూరావు, నగరపాలక సంస్థ ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఈఈ శాంతిరాజు, నమ్రత్‌కుమార్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

■ దేశానికి దిక్సూచి అంబేడ్కర్ అని ఏసీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనపాల జోసఫ్ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని లాడ్జి సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ముందుకు సాగాలని ఆయన సూచించారు.

■ అంబేడ్కర్ ఆలోచన విధానాలతో సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని 53వ డివిజన్ కార్పొరేటర్ దూపాటి వంశీబాబు, వైఎస్సార్ సీపీ తూర్పు మహిళా నేత నూరి ఫాతిమా పేర్కొన్నారు. డివిజన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జేపీ రెడ్డి, పాదిలి శ్రీను, అనిల్, మహేష్, వెంకట్, లక్ష్మి, ఏసమ్మ పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వంశీబాబు, నూరి ఫాతిమా



సీఆర్పీలతో కలసి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈవో ఖుద్దూస్



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డెప్యూటీ మేయర్ సజీల



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జ్యోతిశ్యామ్



అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న సర్పంచుల సంఘ నాయకులు



ర్యాలీగా వస్తున్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు



వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న నేతలు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న విద్యుత్ ఉద్యోగులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గిరి, నూరిఫాతిమా తదితరులు



నివాళులు అర్పిస్తున్న తాడిశెట్టి మురళి



నివాళులు అర్పిస్తున్న డీటీసీ కరీం